## మినీ కథ

"ఒక యాభై రూపాయిలుంటే ఇవ్వండి సార్; రేపు ఫస్టు కిచ్చేస్తాను"

నా దగ్గర మేస్త్రీగా పని జేస్తున్న హనీఫ్ అడిగాడు.

"ఎందుకు?"

"మందుల్ కొనాలట సాబ్"

"మందులెందుకయ్యా" అన్నాను రాస్తున్న పేపరు, పెన్నూ టేబిల్ మీదుంచి కుర్చీ వెనుకకు చేరబడుతూ

-కొంచెం తటపటాయించి తలగీరు కుంటూ దగ్గరగావచ్చి చిన్న గొంతుతో అన్నాడు.



## పలనటిల్లా

సదాత్మ

"నాది భార్య భయట్ జేరే దినం దాటి పద్మూడు రోజు అయింది. భయంగా వుంటే వన్జ డాక్టరికి తీస్కెళితి. ఆవిడ రాశిచ్చిందీ మందులు ఏక్ వారం వాడి గుణం కన్పడకపోతే ఒక వంద రూపాయిలు తీస్కరమ్మంది. ఏదో చేస్తదట అప్డు మంచిగ అవుతుందని చెప్పినాది"

హనీఫ్‌కు యాభై ఏళ్ళుంటాయి. తనకు వల్గురు పిల్లలున్నారు. పదేళ్ళుగా తనకు పిల్లలు లేరు. అందువల్ల కుటుంబ సంక్షేమ పథకాలకు ఆట్టే ఆదుర్దా కనబరచలేదు. ఇప్పుడు గర్భమే మోనని అనుమానం. అది బహుశా మెనోపాసిస్ సింటమ్సయి వుండవచ్చు లేదా అనారోగ్యం వల్ల ఎక్కువ కాలం తడిలో పని జేయటం వల్ల కూడా అలా వుండొచ్చు. నాకున్న వైద్యవిజ్ఞాన పరిజ్ఞానంతో అనుకొన్నాను.

జిల్లాహెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు సమాన మైన హాస్పిటల్ వుందా వూర్లో. అక్కడ డాక్టర్ వనజ గైనకాలజీ కూడా చదివిన డాక్టరు. చాలా కాలంగా వుంది. ట్రాన్స్‌ఫర్స్ ఎప్పుడన్నా వచ్చినా అది క్రియారూపం దాల్చకుండా వర్షం కురవని మేఘంలా తేలిపోతుంది. ఆవిడ వ్యాపారం మూడు మెడిసిన్‌లు ఆరు సర్జరీలుగా సాగిపోతున్నది. ఆవిడ యింటికే హనీఫ్ తన భార్యను తీసికెళ్ళాడు.

"హనీఫ్"

"సార్"

నేనొక మందిస్తాను. రేపురోజు తీసికెళ్ళి యిప్పు. మెన్సస్ అవుతుంది. ఒక వేళ కాకపోతే చేసిస్తాను, నువ్వడిగిన డబ్బు ఉంచోగా తొందర పడి ఎక్కడయినా అప్పు చేసి మందులు కొన వద్దు. నే నిచ్చే మందు అబార్షన్‌కి పనికిరాదు.

"మీరు వైద్దెం జేస్తారా సార్?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏదో లేవోయ్...అది నా హాబీ చాలా కాలంగా"

* * *

"అబ్బా...అచ్ఛాహై... థాంక్స్ సార్, నాది పెళ్ళాం థాంక్స్ చెప్పమంది"

"ఏమిటి విశేషం?"

"నిన్న తొమ్మిదిగంటలకు మీరిచ్చినమాత్ర లిచ్చాను. తియ్యగా నాల్క మీద కర్గిపోయాయి. సాయంత్రం మూడు గంటల్కి హెడంగా వుంది సాబ్. హాళ్ళు... డాకిటేర్లు గోరంతల్ కొండంతల్ జేస్తరు. ఆఖర్‌కు ఒళ్ళుగుల్ల హిల్లుగుల్ల...ఖతం. నాకు నూటాయాభై మిగి లింది. అల్లా మీది రూపంలో నాకు బహుత్ సాయం చేస్తా."

"ఆ మందు పేరూ ఏవిట్సార్?"

"పల్సటిల్లా 200".

## కాలమ్ దాటని కధ

### 'ఏవండోయ్ దొండకాయ్'




పాపారావు అప్పుడే భోజనం చేసి కిళ్ళీ బిగించి ఆఫీసుకు బయల్దేరాడు. దారిలో ఎదు రయ్యే జనాల్ని, వాహనాల్ని చూసుకుంటూ ముందుకు సాగిపోతున్నాడు. అలా వెళ్తూ యాదాలాపంగా ప్రక్క సందులోకి చూసిన పాపారావ్ ఏదో కాగితం గాలికి ఎగురుకొంటూ వచ్చి అక్కడున్న ఎలక్ట్రిక్ పోల్‌కి అంటు కొనటం చూసి మనసులో ఏదో అనుమానం మెదలి ఏవిటా? అని దగ్గరకెళ్ళి చూశాడు. అతని అనుమానం నిజమయ్యింది. అది ఫెళ ఫెళలాడుతున్న ఇరవై రూపాయిల కాగితం. పాపారావు స్వతహాగా ఖంగారు మనిషి. దాన్ని చూసి ఖంగారు పడి తీద్దామా వద్దా? అనే మీమాంసలో పడ్డాడు. తీస్తే ఎవరైనా చూస్తా రేమో? ఇంతకు ముందెప్పుడు అతనికి అలాంటి పరిస్థితి రాలేదు. అలాగే కాలయాపన చేస్తూ సంకోచిస్తూ వ్యాకోచిస్తూ నిలబడ్డాడు. కాసే పటికి విసుగొచ్చి గుండె దడదడలాడుతున్నా ఒంగొని తీయబోయాడు. ఇంతలో ఆ సందు మొదట్లో కూరగాయల బండివాడు "ఏవం డోయ్ రండి దొండకాయ్" అని ఒక గుమ్మం ముందు నిల్చొని అరిచాడు. అంతే అసలే ఖంగారుతో ఉన్న పాపారావు ఆ కేకని ఇంకోలా వినిపించుకొని "అబ్బబ్బే...నేనేం దొంగని కాను ఇదిక్కడికి ఎగిరొచ్చింది" అంటూ అరచి ఆ ఇరవై రూపాయిల కాగితాన్ని కూరల వాడికి చూపించాడు.

-స.భా.రావ్